31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 07 నవంబర్ 2025



## సేవా నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 6 :** సేవా నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం పదోన్నతి బదిలీలో భాగంగా నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుండి జగిత్యాల జిల్లా కు బదిలీపై వచ్చిన 11 మంది హెడ్ కానిస్టేబుళ్లు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందికి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.



### దశాబ్దాలుగా పట్టించుకోని పాలకవర్గాలు... అధికారులు...

### జిల్లాలో కిబాలా తో జరిగిన ఏకైక డాక్యుమెంట్ ఇదే...?

### కిబాలా పత్రం పై అనేక సందేహాలు... రికార్డుల తారమారు..!

# కిబాలపై అనుమానాలు?

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 6:** 1952లో దారం వీరమల్లయ్య అనే వ్యాపారికి పెట్రోల్ పంపు షెడ్ నిర్మాణానికి మున్సిపల్ స్థలం సర్వే నంబర్ 138లో 0.20 గుంటల స్థలాన్ని పెట్రోల్, కిరోసిన్ అమ్మకం కోసం జగిత్యాల మున్సిపాలిటీ ఇచ్చినట్లు తెలుస్తుంది. కాగా ఆ స్థలంలో ఇప్పటికీ సైతం పెట్రోల్ బంక్ నిర్వహిస్తున్నారు. అయితే కాలక్రమంలో వ్యాపారి వీరమల్లయ్య వారసులు ఆ 20 గుంటల భూమిని తాము 1952లోనే కిబాలా పత్రం ద్వారా మున్సిపల్ నుండి కొనుగోలు చేశా మంటూ పంచుకొని షాపింగ్ కాంప్లెక్స్, భవన నిర్మాణాలు నిర్మించుకొని హెూ టళ్లు, తదితర వ్యాపార వాణిజ్య దుకాణా లకు అద్దెలకు ఇచ్చుకొని అనుభవిస్తు న్నారు. అయితే ఆ భూమి 20 గుంట లను వీరమల్లయ్య వారసులు అక్రమంగా సొంతం చేసుకున్నారని ఆరోపణలు 1964 నుంచి వస్తున్నా

-2లో




#### భూభారతి సమస్యలను

## త్వరత్వరగా పరిష్కరించాలి

◆జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, నవంబర్ 6 :** భూభారతి సమస్యలను త్వరత్వరగా పరిష్కరించి దానిలో భాగంగా సాదా బైనామా అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లత సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మెట్ పల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల,సాదా బైనామా అర్జీల నివేదికలను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మండలంలోని చౌలమద్ది, రామారావు పల్లె గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేయాలనీ సెంటర్ నిర్వాహకులకు సూచించారు. అలాగే పెద్దాపూర్ నిజాం అగ్రో రైస్ మిల్ ను తనిఖీ జరిపారు. వీరి వెంట ఆర్డిఓ ఏన్. శ్రీనివాస్, తహసీల్దార్ నీత, గిర్దావర్లు ఉమేష్,మరియు సివిల్ సప్లై అధికారులు ఉన్నారు.



#### టీ డబ్ల్యూ జె ఎఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో

## ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలు

**చురకలు విలేఖరి,జగిత్యాల నవంబర్ 06 :** ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా టీ డబ్ల్యూ జె ఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలోఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం కమిటీ హాల్లో టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘ సభ్యులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి వజ్రోత్సవ వేడుకలను వేడుకలనువజ్రోత్సవ ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో పాల్గొన్న టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ ఇమ్రాన్, రవీందర్రావు లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని కొనియాడారు. ఈ సంఘం దేశంలోనే ప్ర ప్రథమ జర్నలిస్టు సంఘం అని తెలిపారు. ఐ ఎఫ్ వర్కింగ్



జర్నలిస్ట్స్ సంఘం గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను నెమరువేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తుందని

2లో

## సమ్మె వాయిదా... జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్,నవంబర్ 6 :** వ్యవసాయ సహకార, మార్కెటింగ్ శాఖ తెలంగాణప్రభుత్వ అధికారులు, జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ మధ్య జరిగిన చర్చల ఫలితంగా జిన్నింగ్ మిల్స్ సమ్మె వాయిదా పడ దంతో నేటి నుండి జగిత్యాల జిల్లాలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసిన శాత వాహన జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కార్యక్రమాలు యధా విధిగా కొనసాగుతాయని,రైతు సోద రులు తమ పత్తిని సమీప మార్కెట్ యార్డుల్లో విక్రయాలకు యధావిధిగా తీసుకురావాలని వెల్గటూర్ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గుండాటి గోపికా జితేందర్ రెడ్డి తెలిపారు. మండలం లోని కొత్తపేట శాత వాహన జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోళ్లు యధావిధిగా కొనసాగుతాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి), నవంబర్06 :** బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా చేపట్టిన బాల్య వివాహాలను నిరోధన పోస్టర్ నో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని ,బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

## టీ డబ్ల్యూ జె ఎఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలు



**మొదటి పేజీ తరువాయి...** తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నదని, ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంజీవ రాజ్, ఆర్ శ్రీనివాస్, జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రాగం రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ముబిన్, దశరథం, సంయుక్త కార్యదర్శులు కాంతారావు, మాకు రాయలింగం, ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగారెడ్డి , ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, సంఘ సభ్యులు, నరేందర్ రావు, బాస మహేష్, శ్రీధర్, కృష్ణ కుమార్, గంగాధర్, రమేష్, అజయ్ కుమార్, రాజశేఖర్, సతీష్ రెడ్డి, సురేష్, అబ్దుల్ కరీం, రాజ్ కుమార్ , జి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనుల నిర్మాణంలో వేగం పెంచాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) నవంబర్ 06 :** ఇందిరమ్మ ఇండ్ల పనుల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని నియోజకవర్గంలో మంథని ముత్తారం రామగిరి కమాన్పూర్ మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మన జిల్లాలో ఉన్న 4 మండలాల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పురోగతి ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన 45 రోజులలో నిర్మాణ పనులు ప్రారంభించిన పక్షంలో సదరు ఇండ్లను రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు.

# కిబాలపై అనుమానాలు











**మొదటి పేజీ తరువాయి...** ప్రజాప్రతినిధులు గానీ, మున్సిపల్ పాలకవర్గం గానీ, అధికారులు కానీ పట్టించుకోలేదని ఆరోపణలు, విమర్శలు వ్యక్తమవుతున్నా యి. ఆ అక్రమ కబ్జాలో వారసులు చూపెడుతున్న కిబాలా పత్రంపై పలు సందేహాలు, కబ్జాలో పలువురికి భాగస్వా మ్యం ఉందనే ఆరోపణలు వెల్లువెత్తు న్నాయి. 30 నవంబర్ 2004 రోజున జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ప్రవేశపరిచిన ఎజెండా అంశం నంబర్ 9. తీర్మాణం నంబర్ 140లో 1952లో దారం వీరమల్లయ్య పెట్రోల్ పంపు కోసం కేటాయించిన 20 గుంటల భూ వినాదం యొక్క పూర్వపరాలు తెలపడానికి 26 ఏప్రిల్ 2004న 22 మంది కౌన్సిలర్లు వాత్రపూర్వకంగా విజ్ఞప్తి చేసిన విషయాలు అప్పటి జగిత్యాల మున్సిపల్ కమిషనర్ నివేదికలో సైతం దారం వీరమల్లయ్య వారసులమని చెబుతూ సమర్పించిన 'కిబాలా' జిరాక్స్ ప్రతి పరిశీలించగా ఆ పత్రాలపై పలు అనుమానాలు కలిగే విధంగా ఉందని, ఆ భూమిపై జరిగిన అవకతవకల గురించి సమగ్ర విచారణ జరపడానికి కమిషనర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ హైద్రాబాద్ ను కోరడానికి ఏకగ్రీవంగా తీర్మాణించినట్లు పేర్కొన్నారు. అదే తీర్మాణంలో నిబంధనలకు ప్రకారం వీరమల్లయ్య వారసులు పెట్రోల్ పంపు, కిరోసిన్ గ్యాస్ పంపుకు వినియోగించు కోనడానికి స్థలం పోగా మిగిలిన స్థలాన్ని పురపాలక సంఘానికి వాపస్ ఇవ్వాల్సి ఉండగా, వారు ఆ స్థలాన్ని స్థిరాస్తిగా భావిస్తూ ఇష్టం వచ్చిన రీతిలో వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. అయితే 70 ఏళ్లుగా గోప్యంగానే కొనుగోలు పత్రం వివరాలున్నా కిబాలా పత్రం మిస్టరీగా మారింది. గత 20 ఏళ్లుగా సద్దుమణిగిన జగిత్యాల మున్సిపల్ 20 గుంటలు భూవివాదం సమస్య ప్రస్తుతం మళ్లీ రాజుకుంటుంది. ఇటీవలే మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఈ వ్యవహారంపై విచారణ జరిపి వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతో జగిత్యాల పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. అయితే 1952లో మున్సిపాలిటీ వద్ద సర్వే నంబర్ 138లో 20 గుంటల భూమిని రూ.2 వేలకు కిబాలా పత్రంపై కొనుగోలు చేశామని జీవన్ రెడ్డి ఆరోపణలు నిజం కాదని, వ్యాపారి వారసులు ప్రెస్ మీట్ పెట్టి చెప్పడం, జగిత్యాల కోర్టుతో పాటు హైకోర్టుకు ఇదే విషయాన్ని నివేదించడం జరిగిందని, అయితే ఓరిజినల్ కిబాలా పత్రాన్ని వ్యాపారి వారసులు ఎప్పుడు ఏ కార్యాలయంలో దాఖలు చేయలేదు. న్యాయస్థానాల్లో కిబాలా జిరాక్స్ కాపీని సమర్పించారు. జిరాక్స్ ప్రతి ఆధారంగా రెవెన్యూ, మున్సిపల్ రికార్డుల్లో సంబంధిత అధికారులు ఓరిజినల్ పత్రాన్ని సమర్పిస్తేనే వారి పేరుపై భూమిని మార్చాల్సి ఉండగా, ఆ అధికారులు సైతం మార్చడం పలు అనుమానాలకు రేకెత్తిస్తుంది. అంతే కాక ఆ స్థలంలో నిర్మించిన భవనాలకు ఇంటి నంబర్లు అధికారులు ఇవ్వడం వివాదస్పదమవుతుంది. దాదాపు 70 ఏళ్లుగా మున్సిపల్, రెవెన్యూ అధికారులు కిబాలా పత్రం జిరాక్స్ లను చదవకుండానే ఆ కిబాలా పత్రం ఓరిజినల్ అడగకుండానే చట్టబద్ధంగా మున్సిపల్ స్థలాన్ని ఏలా వ్యాపారికి ఇచ్చారో దాని విచారించకుండానే ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్న విమర్శలు, ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పెట్రోల్ బంకుకు సంబంధించిన 20 గుంటల స్థలంలో 60 ఏళ్ల కాలంలో అనే వ్యాపార భవనాలు, నిర్మితమయ్యాయి. పలు నిర్మాణాలకు ఇంటి నంబర్లను కేటాయించిన మున్సిపాలిటీ అధికారులు ఒక్కదానికి భూమి కొనుగోలు, రిజిస్ట్రేషన్ పత్రాన్ని దాఖాలు చేయకుండానే అనుమతించడం గమనార్హం. నిబంధనల ప్రకారం మున్సిపల్ కు సంబంధించి 20 గుంటల భూమిని కలెక్టర్ కు పంపి ఆ తర్వాత సిసిఎల్ఏ రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే ఆ వ్యాపారికి ఇవ్వాల్సి ఉండగా నిబంధనలు ఎందుకు పట్టించుకోలేదనే విషయంలో, 25 గుంటల భూయాజమానిగా ఇరవై ఏళ్లుగా చలామణి అయిన వ్యాపారి వారసులు హఠాత్తుగా 1976-77లో ఎందుకు 20 గుంటలకు కుందించుకోవాల్సి వచ్చిందో అర్థం కావడం లేదని ప్రస్తుతం అధికారులు అంటున్నారు. కిబాలా అనే కొనుగోలు పత్రం చెల్లుతుందా..? ఆపత్రంలో విక్రయం అనే పదం లేదని, ఉర్దూ పత్రంలో కిబాలా పదమే లేదన్నట్లు ఉర్దూ భాష పై పరిజ్ఞానం ఉన్నా వారు పేర్కొంటున్నారు. ఆ కాలం లో జగిత్యాల కు చెందిన రిజిస్ట్రేషన్ లు నిజామాబాద్ కేంద్రంలో నిర్వహించిన అప్పటి డాక్యుమెంట్ లు హిబా, హిబానామా అనే పదాలతో ఉన్నాయి కానీ ఉర్దూ లో సాదా బైనామా, హిబానామా అనే పదాలు చలామణి లో ఉన్నాయి. హిబానామా అంటే తన ఆస్తిని తనకు నచ్చిన వారికి ఇవ్వడమే అయితే హిబానామా కాకుండా కిబాల అనే పదంతో జిల్లా లో ఎలాంటి క్రయ, విక్రయాలు జరిగిన దాఖాలాలు కుడా లేవని తెలుస్తుంది.

### కిబాలా చెల్లుబాటు అయ్యేనా...?

కిబాలా అంటే సాధాబైనామా ద్వారా మున్సిపల్ ఆస్తిని మున్సిపల్ కమిషనర్ ప్రయివేట్ వ్యక్తులకు అమ్మినట్లు పేర్కొంటున్న విధంగా ఒక వేల కిబాలా ద్వారా కొనుగోలు చేసినట్లు చెబుతున్న సాదా బైనామా డాక్యుమెంట్ ద్వారా యాజమాన్యం హక్కులు వచ్చినట్లు చెబుతున్న రెవిన్యూ శాఖ లో ఇట్టి కిబాల సాదా దస్త్రాన్ని ప్రభుత్వానికి ఎలాంటి స్టాంప్ డ్యూటీ చెల్లించకుండానే, లేదా రిజిస్ట్రేషన్, రెవిన్యూ శాఖల్లో ఇంపాండింగ్ చేయకుండా నే ఎలా హక్కులు సంక్రమించయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెవిన్యూ లోని కీలకమైన సెత్వార్ లో కుడా పట్టా కాలంలో సీలింగ్ యాక్ట్ కు ముందు ఉన్నా పట్టాదారుల పేర్లు మాత్రమే ఉండటం అతర్వాత క్రమంలో దారం విరామల్లయ్య పేరు రావడం హక్కులు ఏ ఉత్తర్వుల ద్వారా వచ్చాయని లేకపోవడంతో హక్కులు సక్రమంగా లేవని తెలుస్తున్నట్లు రెవిన్యూ, న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. మున్సిపల్ స్థలాన్ని కమిషనర్ అమ్మకం జరుపడానికి ఎలాంటి హక్కులు లేకపోవడం, అప్పటికే మున్సిపల్ చట్టాలు రావడం, సిసిఎల్ఏ లు ఏర్పాటు కావడం, రెవిన్యూ చట్టాలు కూడా ఏర్పాటు అయినా వాటికి భిన్నంగా ఎలా మున్సిపాలిటీ కమిషనర్ విక్రయుంచారనే దాని పై అనేక అనుమానాలు రేకుతున్నాయి.

### కిబాలా చిక్కు ముడిని రెవిన్యూ యంత్రాంగం తెల్చేనా....

ఉమ్మడి జిల్లా లో కొన్ని దశాబ్దాలుగా క్రయ, విక్రయాలు జరిగిన హిబా, హిబానామా, ఓరల్ హిబా, రాత పూర్వక హిబా, సాదా బైనామా లాంటి పదాలతోనే జరిగాయని తాము రెవిన్యూ వ్యవస్థ ఏర్పాటు నుండి ఉద్యోగులుగా, తహసీల్దార్ గా, ఆర్డీఓలు గా పనిచేసిన వారంతా కిబాల అనే పదాన్ని తమ సర్వీసులో ఎప్పుడు వినలేదని, రెవిన్యూ లో ఖాస్ర, సెత్వర్, అనేక పదాలు నైజామ్ కాలం నుండే ఉర్దూ పదాలు రెవిన్యూ శఖ లో వాడకం లో ఉన్నాయని, ఒకవేళ కిబాలా అనే సాదా డాక్యుమెంట్ తో కొనుగోలు చేస్తే దానిని రెవిన్యూ లోనో, రిజిస్ట్రేషన్, శాఖలోనో చెలామణి చేయాల్సి ఉంటే, ఇంపోండింగ్ చేసుకొని వాటి స్టాంప్ డ్యూటీ ని చాలాన్ రూపం లో చెల్లిస్తేనే ఆ సాదా పత్రాలు చెల్లుబాటు చేసేవిధంగా ఉత్తర్వులు జారీ చేస్తారు. అయితే జగిత్యాల నడి ఒడ్డున ఉన్నా సర్వే నెంబర్ 138 లో 14 ఎకరాల 4 గుంటల భూమి హక్కులు అసల్ సెత్వార్ ద్వారా ఇనుముల పల్లి నర్సింగరావు పేరు పట్టాదార్ గా నమోదు ఉంది. ఈ భూమి ల్యాండ్ సీలింగ్ యాక్ట్ అమలు తర్వాత ప్రభుత్వ అధీనంలో రావడంతో మున్సిపల్ లోకల్ ఫండ్ కు అప్పటి ప్రభుత్వం కేటాయించడం జరిగింది.

### రెవెన్యూ సేత్వార్ అంటే ఏమిటి?

'సేత్వార్' లేదా 'రెవెన్యూ సేత్వార్' అనేది ముఖ్యంగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని భూ రికార్డులకు సంబంధించిన ఒక పాత పదం. **ప్రాథమిక భూ రికార్డు:** సేత్వార్ అనేది ఒక గ్రామానికి సంబంధించిన ప్రాథమిక, ప్రామాణికమైన భూమి రిజిస్టర్ (ఏ రిజిస్టర్) లేదా రీసర్వే సెటిల్మెంట్ రిజిస్టర్ (ఆర్ ఎస్ ఆర్) గా పరిగణించబడుతుంది. ఈ రికార్డులో సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం, యజమాని వివరాలు, భూమి రకం (ఇనామ్, ప్రభుత్వ, పోరంబోకు), నేల రకం మరియు నీటిపారుదల వనరులు వంటి ముఖ్యమైన వివరాలు ఉంటాయి. ఈ రికార్డులు సాధారణంగా పూర్వపు సర్వే మరియు సెటిల్మెంట్ పనిలో భాగంగా తయారు చేయబడ్డాయి. ఉదాహరణకు, తెలంగాణలో 1936లో ప్రారంభమై 1956లో పూర్తయిన భూ సర్వే ఆధారంగా ఈ సేత్వార్ రికార్డులు రూపొందించబడ్డాయి. ఈ భూమి వ్యవహారం లో కేవలం కిబాల పత్రం మాత్రమే ఉండటం ఎలాంటి ఉత్తర్వులు లేకపోవడం,దారం వీర మల్లయ్య కు, %×%, బి ఖాతాలో ఖాతా నెంబర్ 2090 గా ఖాతా కేటాయించడం జరిగినట్లు 1976-1977 పహాని ద్వారా తెలుస్తుంది. 1980-1981 నుండి 2015-2016 వ సంవత్సరం వరకు గ్రామ లెక్క అడంగల్ పహానిల్లో, మాత్రం దారం మాణిక్యం, దారం నాగాభూషణం, సిద్ధం శెట్టి రాజమని, దారం నారాయణ, మంత్రి గంగమ్మ, దారం రామ్మోహన్, దారం శ్రీధర్ కుమార్, దారం గౌతమ్, దారం లలిత బాయ్ కుమార్తెలు, ఇందిరా, అరుణ ల పేర్లు పట్టాదారులగా వస్తుంది. భూ హక్కులు, టైటిల్ డిడ్ ను ఈ భూమి వ్యవహారం లో ఏ రకంగా నిర్ధారణ చేస్తారానేది సందేహమే. భూమి బదలయింపు హక్కులు, ప్రొసీడింగ్ పత్రాలు, హక్కులు ఏ విధంగా నమోదు చేసరో రెవిన్యూ రికార్డులను రెవిన్యూ అధికారులు తిరిగేస్తే బట్టబయలు అయ్యే అవకాశం ఉంది

### అధికారులు, పాలకవర్గాల అవినీతి వల్లే...

మున్సిపల్, రెవెన్యూ అధికారులు అవినీతి వల్లే రూ.100 కోట్ల పైనే విలువ చేసే మున్సిపల్ భూమి ఆన్యాక్రాంతమైందని ప్రస్తుతం పట్టణవాసుల ఆరోపణలు తీవ్రమయ్యాయి. ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నారు సైతం ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆందోళన చేస్తున్నారు. మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు. కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమంగా మారునుంది.

# జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందేలా చూడాలి

### -వెంకటేశ్వర స్వామిని మొక్కుకున్న జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డి



**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్తులకు ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి కలియుగ దైవం తిరుపతి వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు. గురువారం కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామితో పాటు దిగు తిరుపతిలో కొలువై ఉన్న పద్మావతి అమ్మవారిని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి - మంజుల దంపతులు దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించు కున్నారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడీటేషన్లు వెంటనే ఇవ్వాలని,ప్రతి మూడు నెలలకోసారి పొడిగించకుండా ఉండేలా చూడాలని మొక్కానన్నారు.వెంటనే అక్రిడీటేషన్ కమిటీలను జిల్లాల వారీగా వేయాలని మొక్కినట్లు ఆయన వివరించారు.రైల్వే పాసులను పునరుద్దరించాలని, హెల్త్ కార్డులివ్వాలని,కోర్టు తీర్పు పేరుతో కాలయాపన చేయకుండా రాష్ట్రంలో అర్హులైన జర్నలిసస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇప్పించేలా చూడాలని స్వామిని కోరానని కిషన్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని, ఇటీవల జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలనీ వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవార్ల ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశానన్నారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రభుత్వం జర్నలిస్తులతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగుల సంక్షేమాన్ని కాంక్షించేలా పాలన అందించేవిధంగా స్వామి వారు దీవెనలు ఎల్లవేళలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉండాలని మొక్కుకున్నానని కిషన్ రెడ్డి తెలిపారు.కిషన్ రెడ్డి - మంజుల దంపతుల వెంట పెండ్యాల శశిధర్ రెడ్డి- శ్రీలత దంపతులు, రాళ్ళబండి చంద్రశేఖర్ రెడ్డి - సాహితీ దంపతులు, పెండ్యాల సుజాత,విజయ, శారద, పవిత, కమల, గౌతమి, గౌరీ,పద్మ, భవాని, శైలజ, లక్ష్మి,వికాస్ రెడ్డి - మౌనిక దంపతులు, అబ్బిడి మల్లారెడ్డి, అబ్బిడి లక్ష్మా రెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి,అబ్బిడి గౌతమ్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పాతురి రవీందర్ రెడ్డి,సుధీరెడ్డి రమేష్ రెడ్డి, అబ్బిడి రాజిరెడ్డి,శ్రీపాల్ రెడ్డి, జయపాల్ రెడ్డి, బండ అశోక్ రెడ్డి, తదితరులున్నారు.

# సైబర్ మోసాలపై అవగాహన కల్పించిన పోలీసులు

### -అక్షర పాఠశాలలో సైబర్ జాగ్రుకత దివస్




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 6 :** సైబర్ జాగ్రుకత దివస్ పురస్క రించుకొని జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని రాజారాంపల్లి అక్షర పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైం పై గురువారం వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ అవగాహన కల్పించారు.వ్యాపార పెట్టుబడి మోసం, పార్ట్ టైం ఉద్యోగాలకు పెట్టు బడి, ఏపీకేఫైల్స్,తెలియని లింకుల ద్వారా మోసం,డిజిటల్ అరెస్ట్,ఆన్లైన్ బ్లాక్ మెయిల్ తదితర మోసాలపై అవగాహన కల్పించారు.రోజు ఇలాంటి సైబర్ నేరాలను ప్రతి ఒక్కరు ఎదుర్కోవడం పెద్ద సమస్యగా మారిందని, సైబర్ నేరాల నుండి బయటపడడం కోసం అవగాహన అవసరమని పేర్కొన్నారు. ఈజీ మని కోసం అలవాటు పడి, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడకూడదని,ఈజీ మని అంటే మోసమని గుర్తించాలన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విద్యా వంతులే అధికంగా ఉన్నారని, మొదట్లో డబ్బులు వస్తున్నట్లు చూపించడాన్ని,ఆతర్వాత ఆన్ లైన్ మోసానికి హెచ్చరికగా గుర్తించాల న్నారు.అమాయక ప్రజల బలహీనతనే సైబర్ నేరాలకు మూలమన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషల్ ఇంటెలి జెన్సీ అందుబాటులో ఉందని ఈ టెక్నాలజీతో సైబర్ నేరాలు అరికట్టడంజరుగు తుందని,వీటి గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి,అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాల నుండి బయట పడాలని ఎస్సై సూచించారు.డిజిటల్ అరెస్ట్ అంటే ఎవ్వరూ బయపడాల్సిన అవసరం లేదని,అసలు డిజిటల్ అరెస్టులు ఉండవన్నారు.ఆన్లైన్లో అప రిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్లు,ఏపికె ఫైల్స్ ఓపెన్ చేసి మోసపోవద్దన్నారు. సైబర్ క్రైం కు గురైతే వెంటనే గోల్డెన్ అవర్ 48 గంటలలోపు 1930కి కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. https://www.cybercrime.gov.in పోర్టల్ నందు కాంప్ల యింట్ నమోదు చేయాలని ఎస్సై ఉమాసాగర్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యా యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భక్తులపై పూజల పేరిట భారం మోపడం సరికాదు



**చురకలు విలేకరి, మల్యాల, నవంబర్ 6 :** కొండగట్టు భక్తులపై పూజల పేరుపై భారం మోపడం సరికాదని బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో ఆలయ సూపరిండెంట్ కు బిజెపి నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ తెలంగాణలో ప్రసిద్ధి పుణ్యక్షే త్రంలో ఒకటైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో అర్జిత సేవలు ధరలను వెంటనే ఉపసంహరించు కోవాలని, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి ధరలను పెంచవద్దని,ఈ దేవస్థానానికి సామా న్యుల భక్తులు వస్తారని, వారిపై అధిక భారం మోపద్దని భక్తులకు ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయవద్దన్నారు. మొదటగా భక్తులకు కొండగట్టులో మూత్రశాలలు, వసతి గృహాలు ఏర్పాటు చేయాలని, కోనేటిలో కనీసం వారానికి ఒకసారైనా నీటిని విడుదల చేసే ప్రయత్నం చేయాలన్నారు.కొండగట్టు అభివృద్ధికి మీరు చేసే ప్రతి పనికి తాము సహకరిస్తున్నామని,ధరల నిర్ణయాన్ని ఉపసహరించుకోవాలని లేకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంఘని రవి, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, బొట్ల ప్రసాద్ చ కోన శ్రీనివాస్, మల్లేశం యాదవ్, గౌతమ్, బండారి రాజుచ నీలం రవిచ నక్కా ఆనందంచ రాఘవేంద్ర, జిల్లాల రమేష్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు వెల్గటూర్ విద్యార్థుల ఎంపిక



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, నవంబర్ 6 :** పాఠశాల క్రీడా సమైక్య రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలకు జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్ నందయ్య, పిడి రాజ్ కుమార్ లు తెలిపారు. హెచ్ ఎఫ్ క్రీడా పోటీల్లో భాగంగా అక్టోబర్ 23న కెవచ్ఆర్ స్పోర్ట్స్ ఆకాడమీ కరీంనగర్ జిల్లా జోనల్ స్థాయి పోటీల్లో రెండు,మూడవ స్థానా లను పొంది ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బట్టు గ్రీష్మ, గజ్జల శ్రీవిద్య,లు త్వరలో మేడ్చల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు టేబుల్ టెన్నిస్ క్రీడలో రాణించ డం అభినందనీయమని డిఈఓ రాము నాయక్, జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ చక్రధర్,ఎంఈఓ ప్రభా కర్,లు అభినందిస్తు ఇదే స్పూర్తి తో రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలన్నారు.

## కలెక్టరేట్ ఎదుట అధ్యాపకులు నిరసన



**చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 6 :** ప్రభుత్వం విడుదల చేయాల్సిన ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ చేపడుతున్న నిరసన కార్యక్రమాలు గురువారం నాలుగవ రోజుకు చేరాయి. గురువారం ప్రైవేట్ కళాశాలల ఆధ్యాపకులు కళ్లకు గంతలు కట్టుకొని కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిసారు. అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందించారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగేళ్లు ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడంతో కళాశాలల నిర్వహణ భారంగా మారిందని, ప్రభుత్వం చర్చల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేర్చకపోవడంతో నిరవధిక బంద్ పాటిస్తున్నామని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం స్పందించి ఫీజు రియిబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల నరేష్, కొక్కుల రాజేందర్, మునీందర్ రెడ్డి, మల్లికార్జున్, సురేష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ చేసిన రక్తదానం వెంకటేష్



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 6 :** గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మకిలి ఇజ్రాయిల్ ఓ పాజిటివ్ రక్తం అత్యవసరమని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు. దీంతో వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన ఆధ్వర్యంలో భీమారం మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిలివేరి వెంకటేష్ రక్తదానం చేశారు. అనంతరం బంగారు దీపక్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది అని ఆయన అన్నారు రక్తదానం చేయడం నిర్జీవమవుతున్న సునిషి జీవాన్ని, జీవితాన్ని దానం చేసినట్లే అని రక్తదానం చేద్దాం మానవత్వాన్ని చాటుకుందామని అన్నారు. ఈ సందర్భంగా చిలువేరి వెంకటేష్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాలు, భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

**-ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 6 :** సైబర్ నేరాలు, భద్రత పై అవగాహన కలిగి ఉండాలని ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలు పై అవగాహన గురించి సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం సందర్భంగా ధర్మపురి పట్టణంలోని మైనార్టీ జూనియర్ కళాశాల లోని విద్యార్థులకు,యువతకు,ప్రజలకు సైబర్ భద్రత, హైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి ఎస్ఐ ఉదయ్ మాట్లాడుతూ విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైం పై అవగాహన కల్పించడంలో భాగంగా సైబర్ జాగక్ష దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే ! అవగాహన తప్పని సరి అని, డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు. ప్రస్తుతం వ్యాపార పెట్టుబడులు, ఆన్లైన్ స్టాక్ ట్రేడింగ్, ఐపిఓ స్కామ్ పేరుతో జరుగుతున్న మోసాలు అత్యధికంగా నమోదు అవుతున్నాయని. సైబర్ ఫిర్యాదు లో ఆర్థిక నష్టాల పరంగా ఎక్కువ కేసులు నమోదు అవుతున్నా యన్నారు. ఇలాంటి మోసాలకు ఎక్కువగా సినియర్ సిటిజన్లు, ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు, గృహిణులు ప్రధానంగా బలవుతున్నారు. త్వరగా డబ్బు సంపాదించవచ్చు అనే ఆశతో నకిలీ పెట్టుబడి యాప్స్, ఫేక్ ట్రేడింగ్ ప్లాట్ఫారమ్ ద్వారా మోసపోతున్నా రన్నారు. అంతే కాకుండా ప్రస్తుత కాలంలో నాట్సంప్, ఫేస్బుక్. ఇన్నాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారని, వాటిని వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు సమాజానికి అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుం దని,ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మి. కాని స్టేబుల్ లు అరిఫ్. రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 6 :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని జ్యోతి హైస్కూల్ -ఐఐటి ఆకాడమీలో సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్, ఎస్ఐలు రవికిరణ్, కుమార స్వామిలు విద్యార్థులకు ప్రస్తుత డిజిటల్ యుగంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి సమగ్రంగా వివరించారు. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, ఆన్లైన్ గేమ్స్, బ్యాంకింగ్ యాప్లు, మరియు మోసపూరిత లింక్ల ద్వారా జరుగుతున్న మోసాలను గుర్తించే పద్ధతులు, వాటి నివారణ చర్యలు, మరియు బాధితులు తీసుకోవాల్సిన తక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇంటర్నెట్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారం ఎవరికీ పంచుకోవద్దని, అనుమానాస్పద లింక్లు క్లిక్ చేయరాదని సూచించారు. చిన్న వయసులోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దాని వల్ల సమాజానికి మేలు కలగాలని ప్రేరణాత్మకంగా చెప్పారు. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తిగా వినిపించి, తమ సందేహాలను పోలీస్ అధికారులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు పోలీస్ అధికారులకు ధన్యవాదాలు తెలిపి విద్యార్థుల్లో సైబర్ అవగాహన పెరగడం చాలా అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు వారికి భద్రతా అవగాహనను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి వరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట యువకుడి ఆత్మహత్యాయత్నం

**-తల్లి ఆత్మహత్య కేసులో న్యాయం కోరుతూ యువకుడి ఆందోళన**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 6 :** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో గురువారం ఉదయం ఉత్కంఠభరిత పరిస్థితులు నెలకొన్నాయి. మల్యాల పోలీస్ స్టేషన్ గేట్పైకి ఎక్కి తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఒక యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే, మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన అఖిల్ అనే యువకుడు తన తల్లి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. తల్లి మృతికి కారణమైన వారిపై పోలీసులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం పట్ల అనేదన వ్యక్తం చేస్తూ, న్యాయం కావాలని కోరుతూ ఈ తీరులో ఆత్మహత్యాయత్నానికి పాల్పడడ్డాడు. పోలీసులు అప్రమత్తమై వెంటనే అతడిని అడ్డుకొని కాపాడారు. స్టేషన్ పరిసరాల్లో కొంత సేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. పోలీసులు అఖిల్ను నియంత్రించి స్టేషన్ లోకి తీసుకెళ్లి విచారిస్తున్నారు. యువకుడు మాట్లాడుతూ నా తల్లి అన్యాయానికి గురై ప్రాణాలు తీసుకుంది. ఆమెకు న్యాయం చేయాలని, దోషులను శిక్షించాలని ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ వినిపించుకోలేదు. అందుకే ఈ చర్యకు దిగానని ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో మల్యాల పట్టణంలో ఒక్క సారిగా కలకలం రేగి, స్థానికులు బాధతో స్పందించారు. అఖిల్ తల్లికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పారిశుధ్య పనుల పరిశీలన



**చురకలు విలేకరి,మెట్పల్లి రూరల్, నవంబర్ 6 :** మండలంలోని చౌలమద్ది గ్రామ పారిశుధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ గురువారం ఆకస్మిక తనిఖీ జరిపారు. ఈ మేరకు గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు సక్రమంగా పనులను జరిపించాలని డంపింగ్ యార్డ్,పల్లె పకృతి వనం ను పరిశీలించి గ్రామపాలనధికారులకు పలు సూచనలు తెలిపారు. అనంతరం గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,గ్రామపంచాయతీ ద్వారా ప్లాస్టిక్ సేకరించి నిధులు సమాకుర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పీఓ సుదర్శన్ నాయక్,ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి,కార్యదర్శి రవికుమార్,కారోబార్ రాములు,ఎఫ్ఏ సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విగ్రహాన్ని పూజలు జరిగేలా సరిచేయాలి



**చురకలు విలేకరి,ధర్మపురి,నవంబర్ 6 :** ధర్మపురి పుణ్యక్షేత్రంలో కోనేరు వద్ద శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా భుజాల వరకు రోడ్డు వేయడంతో విగ్రహం అపవిత్రం అవుతుందని, జరిగిన పొరపాటును సరిచేసి విగ్రహాన్ని పూజించుకునే విధంగా ఏర్పాటు చేయాలని బీజేపీ, విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఈవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కన్వీనర్ కస్తూరి రాజన్న, పట్టణ కన్వీనర్ వెలగందుల బుచ్చన్న, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు దుర్గం అల్లం ప్రసాద్. బిజెసి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, ప్రధాన కార్యదర్శి తిరుమారిందస్ సత్యనారాయణ, కార్యదర్శులు సికిందర్, కలకోట రాజు, బిజెపి సీనియర్ నాయకులు రాయట్ల రవి కుమార్ సింగ్, బీజేవైఎం నాయకులు కోరుట్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి,బీర్పూర్, నవంబర్ 6 :** రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని బీర్ పూర్ పిఏసిఎస్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు అన్నారు. గురువారం బీర్ పూర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని తుంగూరు, చర్లపల్లి, కందెనకుంట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తహసీల్దార్ సుజాతతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో తిరుపతి, ఆర్ఐ రాహుల్, ఏఈవోలు శీరిష, వినోద్, నరేందర్, రఫీ, సిఈవో తిరుపతి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు సాధించేదాకా పోరాటం ఆగదు

**-పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 6 :** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా చేపట్టిన ఉద్యమం పట్ల పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష తన దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. బీసీ మౌన దీక్షతోపాటు పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ నూతన కమిటీ నియామకం సందర్భంగా గురువారం పట్టణంలోని అమర్ నగర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ బీసీలందరూ అంతర్గతంగా తమ బలాన్ని గుర్తించుకుని, ఐక్యతను చాటాలని, ఒక్కతాటి మీదకి వచ్చి గల్లీల నుంచి ఢిల్లీ వరకు తమ గొంతును బలంగా వినిపించాలని పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాజకీయ ఒత్తిడి పెంచాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కొందరు తమ హక్కులను కాలరాసేందుకు, ఎన్నికల టిక్కెట్లు లేదా చిన్న ప్రయోజ నాల పేరిట ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. బీసీలు అందరూ మేల్కొని, తమ హక్కులైన 42 శాతం రిజర్వేషన్లను తామే సాధించుకునే శక్తిని నిరూపించాలని ఉద్ఘాటించారు. ఈ ఉద్యమాన్ని గ్రామ, గల్లీ స్థాయి నుంచి ప్రతి గడపకూ తీసుకువెళ్లేందుకుగాను, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్లవెల్లి శంకర్, జిల్లా మహిళా కన్వీనర్ గా సిరవేన స్వప్న, జిల్లా కన్వీనర్లుగా సలేంద్ర కొమరయ్య యాదవ్, బోల్లం భూమేష్, గుడ్ల సమ్మయ్య, మీడియా ఇన్చార్జిగా అబ్దుల్ మాలిక్ ను నియమించినట్లు ప్రకటించారు. ఈ మేరకు వారికి దాసరి ఉష నియమాక పత్రాలను అందజేశారు. రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ మౌన దీక్షకు జిల్లా దళిత సంఘాల నాయకులు కూడా పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ నాయకులు నల్లవెల్లి శంకర్, శిలారపు పర్వతాలు యాదవ్, సలేంద్ర కొమురయ్య, సిలవేరు స్వప్న, మంద భాస్కర్ యాదవ్, శివంగారి సతీష్, కావేటి రాజగోపాల్, బొంకూరి సురేందర్ సన్నీ, ఆక్కపాక తిరుపతి, తాండ్ర సదానందం, కంకటి శ్రీనివాస్, భూమేష్, మిట్టపల్లి శ్రీనివాస్, పోసాని శ్రీనివాస్, జ్యోతి, సిపల్లి రవీందర్ తోపాటు తదితర బీసీ, ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

# పదిర బ్రిడ్జిపై ఇరువైపుల భారీ గుంతలు

**-పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**
**ఆందోళన చెందుతున్న వాహనదారులు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 6 :**

ఎల్లారెడ్డిపేట మండలం పదిర బ్రిడ్జి వద్ద కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిలోని పదిర బ్రిడ్జిపై ఇరువైపుల భారీ గుంతలు ఏర్పడ్డాయి. అంతే కాకుండా బ్రిడ్జి నిర్మాణానికి ఉపయోగించిన ఇనుప సలాకా పూర్తిగా తుప్పు పట్టి విరిగిపోతున్నాయి. బ్రిడ్జి పై ఇరువైపుల రెండు గుంతలు ఏర్పడ్డాయి దీంతో ఈ బ్రిడ్జి పై నుండి వచ్చి పోయే అన్ని రకాల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి, ఈ రూట్‌లో కొత్తగా డ్యూటిపై వచ్చే అన్ని వాహానాల డ్రైవర్లకు ఈ బ్రిడ్జిపై నుండి ప్రయాణం గగనం అవుతుంది, త్వరలోనే బ్రిడ్జ్ విరిగి కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. ఈ గుంతలు రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉండి వాహన చోదకులకు దగ్గరికి వచ్చే వరకు కనిపించక పోవడంతో తరచుగా గుంతల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి పలు వాహన చోదకులు గాయాల పాలవుతున్నారు. ఇట్టి విషయాన్నీ ఆర్ అండ్ బి ఏఈతో చరవాణి ద్వారా మాట్లాడగా త్వరలోనే అక్కడ తాత్కాలిక నిర్మాణం పనులు చేపట్టి వాహాన చోదకులకు ఇబ్బంది కలుగకుండా చూస్తామన్నారు. గుంతలు ప్రమాదకరంగా మారడంతో ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోక పోయినా కొందరు నాయకులు గుంతల వద్ద వచ్చిపోయే వాహనచోదకులకు తెలిసే విధంగా చెట్ల కొమ్మలను ఏర్పాటు చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుండి రాగట్ల పల్లి మధ్యగల కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిలో కల్వర్టు వద్ద ప్రమాదం కరంగా గుంత ఏర్పడింది దానిని కూడా వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# యువకుడి ఆత్మహత్య



**చురకలు విలేఖరి, కరీంనగర్ రూరల్, నవంబర్, 06 :** మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన ముస్కు శివ తండ్రి నారాయణ, వయసు 25 సంవత్సరాలు, కులం రజక అను అతడికి 11 నెలల క్రితం వివాహం అయినది, కొన్ని నెలల నుండి కడుపునొప్పితో బాధపడుచున్నాడు, ఎన్ని ఆసుపత్రిలో చూపించుకున్న కడుపునొప్పి తక్కువకు కాకపోవడంతో, తీవ్ర మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది ఈనెల 1న మొగ్ధంపూర్ గ్రామ శివారులో ఏదో తెలియని గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు, అతడిని అదే రోజున కరీంనగర్ లో గల సన్రైస్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేర్పించగా గురువారం చికిత్స పొందుతూ తెల్లవారుజామున అందాజా 1:47 ప్రాంతంలో మృతి చెందాడు, పోస్టు మార్టం నిమిత్తం మృతుడిని కరీంనగర్ లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# పశువైద్యాధికారిని కేటాయించండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 6 :** కమాన్‌పూర్ మండలానికి పశు వైద్యాధికారిని వెంటనే కేటాయించాలని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు జిల్లా పశు వైద్యాధికారి విజయ భాస్కర్‌ను కలిశారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు తాను కలవడం జరిగిందని వైనాల రాజు తెలిపారు. కాగా వైద్యాధికారీ లేక ఇక్కడ పశువులు మూగజీవాలు అనారోగ్యంతో మూలన పడుతున్నాయని ఇక్కడ డాక్టర్ లేకపోవడంతో ఇంచార్జి డాక్టర్ చుట్టపు చూపుగా వస్తున్నాడని వైనాల రాజు పేర్కొన్నారు. ఇక్కడ ఇన్చార్జి డాక్టర్ గా ఉన్న అనిల్ కుమార్ ను కమాన్ పూర్ డాక్టర్ గాని నియమించాలని వైనాల రాజు మంత్రికి వివరించారు. దీనికి అను మంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా వైద్యాధికారిని వెంటనే కమాన్పూర్ మండలానికి ప్రత్యేకంగా పర్మినెంట్ డాక్టర్ వేయాలని జిల్లా అధికారికి సూచించారు. దీంతో రెండు మూడు రోజుల్లో ఆదేశాలు జారీ అవుతాయని వైనాల రాజు తెలిపారు. ఆయన వెంట నాయకులు లల్లు, రంగు సత్యం, బొజ్జ సతీష్ పాల్గొన్నారు.

# స్వంతింటి కళ నెరవేరిన వేళ

**-బాగోద్వేశంతో కంట తడి పెట్టినా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 06 :** తంగళ్లపల్లి మండలం రాళ్లపేట (గాంధీ నగర్) గ్రామానికి చెందినా గోరెమియా చాంద్ భీ గురువారం ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశం శుభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఇట్టి గృహప్రవేశానికి సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పాల్గొని వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషంగా ఉంది సారు అంటూ ఆనందోత్సవంతో గోరెమియా చాంద్ భీ దంపతులు కంటతడి పెట్టారు, ఇళ్ళు కట్టుకుందుమో, లేమో అనుకున్నాం.... కాని మా కళ నెరవేరిందంటూ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు లబ్ధిదారులు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ పథకాలు అన్ని అందుతున్నాయా? అంటూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కేకే మహేందర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టోనీ ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తాళ్ల నారాయణను అభినందించిన జిఎం




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 6 :** సింగరేణిలో ప్రముఖ గాయకుడు తాళ్లనారాయణను మందమర్రి సింగరేణి సంస్థ జిఎం రాధాకృష్ణ బహుమతి అందజేసి అభినందించారు. మందమర్రి లో ఈనెల 3 నుండి 5 వరకు జరిగిన కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ లో సింగిల్ ఫోక్ పర్ఫామెన్స్ లో మొదటి స్థానం మరియు గ్రూప్ పర్ఫామెన్స్ ఫోక్ లో ద్వితీయ స్థానం సాధించి డిసెంబర్ 10 నుండి 12 వరకు నాగపూర్ జరిగే కోల్ ఇండియా కల్చరల్ మీటుకు ఆర్జి 3 సివిల్ డిపార్ట్మెంట్లో జనరల్ అసిస్టెంట్గా పనిచేస్తు సింగరేణి తరుపున సెలెక్ట్ అయిన తాళ్లపల్లి నారాయణ గౌడ్ ను పలువురు అభినందనలు తెలియజేశారు కోల్ ఇండియాలో కూడా మొదటి స్థానం సాధించి సింగరేణి పేరు ప్రతిష్టలు కోల్ ఇండియా లెవెల్ లో చాటి చెప్పాలని కోరారు.

# పోయిన ఫోన్ అప్పగించిన సీఐ



**చురకలు విలేఖరి, కరీంనగర్, రూరల్, నవంబర్, 06 :** కమటం సాయికుమార్ అనే వ్యక్తి తన ఒప్పో ఫోనును మొగ్దుంపూర్‌లో పోగొట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అట్టి ఫోను సిఈఐ ఆర్ టెక్నాలజీ ద్వారా జగిత్యాలలో ఉన్నదని కనుక్కొని రికవరీ చేయడం జరిగింది గురువారం నాడు రూరల్ సిఐ ఏ.నిరంజన్ రెడ్డి అట్టి ఫోన్ ను సంబంధిత యజమాని అయిన కమటం సాయికుమార్‌కి అప్పగించారు. ఫోన్ రికవరీ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ కీర్తన ను రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి అభినందించారు.

# విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

**-రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝ**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 6 :** ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదివినప్పుడే మనం గమ్యం చేరుతామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝ అన్నారు. ఈ మేరకు గురువారం కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సును విద్యార్థులతో నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సిపి మాట్లాడుతూ నేడు సైబర్ మోసాలు ఎన్నో జరుగుతున్నాయని వాటిపట్ల ఎంతో జాగ్రత్త ఉండాలని సిపి పేర్కొన్నారు. బ్యాంకుల పేరుతో లోన్ల పేరుతో ఓటీపీలు చెప్పాలని మోసం చేస్తున్నారని అటువంటి ఓటీపీలకు ఎప్పుడు గానీ చెప్పకూడదని అన్నారు. సైబర్ పేరుతో ఎందరో అభాగ్యులు డబ్బులు పోగొట్టుకున్నారని అటువంటి వాటి జోలికి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే కొందరు ఫోన్ చేసి బటన్ నొక్కాలని చెపితే అటువంటి బట్టలను నొక్కకూడదని సిపి అన్నారు. అలాగే ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఇంత వాడినయ్యానని మీరు కూడా శ్రద్ధగా చదివి తనలాగే కావాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల మాట విని పాఠశాలలో శ్రద్ధగా పాఠాలు విని కళాశాలకు మంచి గుర్తింపు తేవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని మడత రమేష్, సైబర్ క్రైమ్ డిఎస్పి రంగారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు, ఎస్సై కొట్టే ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్2 అధికారి బోగ సతీష్‌కు ఓసీ1లో సన్మానం

**-తోటి సింగరేణి ఉద్యోగులు గజమాలతో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మానం**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 6 :** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్2 పరీక్షలో 331వ ర్యాంక్ తో అర్హత సాధించి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ డిపార్ట్మెంట్ కరీంనగర్ కార్యాలయంలో అసిస్టెంట్ డెవలప్మెంట్ అధికారిగా నియమింపబడి తాను పనిచేస్తున్న సింగరేణి సంస్థ ఆర్జి3 ఓసి1 కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్తున్న బోగ సతీష్ ను తోటి ఉద్యోగులు, కార్మిక సంఘనాయకులు, అధికారులు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో గజమాల, శాలువాలు, బహుమతులు, జ్ఞాపికగా అందజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా గోపాల్ పూర్ పద్మశాలి వ్యవసాయ కుటుంబానికి చెందిన బోగ సతీష్ ఎంటెక్ చదివి సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ గా 2016లో అర్జీ2 ఏరియా వర్కుషాప్ లో నియమింపబడి సంవత్సరంన్నర క్రితం ఓసి1కు బదిలీపై వచ్చి తోటి ఉద్యోగులతో కలిసిమెలిసి, అందరి మన్ననలను పొంది, సింగరేణి దగ్గర ప్రాంతంలోనే పోస్టింగ్ ఇవ్వడం సంతోషకరమని, వారి సేవలను కొనియాడుతూ, గతంలో వారు సిండికేట్ బ్యాంకు పిఓగా, కేడీసీసీ బ్యాంకు క్లర్కుగా, రైల్వే అసిస్టెంట్ లోకో పైలెట్ గా.. పలు ఉద్యోగాలకు అర్హత సాధించి, నియమింపబడి గ్రూప్1 పరీక్ష ఫలితాల అర్హతకు దగ్గరగా వచ్చిన తన కోరిక త్వరలో నెరవేరాలని, తాను పద్మశాలిగా, వారి కులానికి సంబంధించిన విభాగంలోని అధికారిగా నియమింపబడిన సందర్భంగా సంతోషంగా పనిచేస్తూ, మరింత పేరు తెచ్చుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, గని మేనేజర్ రావుల పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్, అదనపు మేనేజర్ ఎల్.వినాయక్, ఏఐటీయూసి పిట్ కార్యదర్శి డి. తిరుపతి రావు, టీబీజీకేఎస్ నాయకులు అల్లం తిరుపతి, ఐఎన్టియుసి నాయకులు రమేష్ రావు, కొండాల్ రెడ్డి, రామచంద్ర రావు, రఘునాథ్, కామ తిరుపతి, భాస్కర్, నవీన్, రత్నం, వెంకటరమణ, భోగ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలి

**-ఎస్వోటుజిఎం. రామ్మోహన్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 6 :** కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలని రామగుండం-3 ఏరియా ఎస్వోటుజిఎం యం. రామ్మోహన్ అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి హాకీ పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలను రామగుండం-3 ఏరియా ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం ప్రతి సంవత్సరం వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తుం దన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన సింగరేణి పేరు నిలబెట్టాలని కోరారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సీనియర్ పిఓ రాజేశం, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్ ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# డా.సురభి శ్రీధర్‌కు నంది అవార్డు ప్రధానం




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 6 :** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసర్చ్ స్ఫూర్తి అకాడమీ,స్ఫూర్తి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్,స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆధ్వర్యంలో,బుధవారం రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ ముషీరాబాద్‌లోని సిటీకల్చర్ ఆడిటోరియంలో వివిధ రంగాలలో సేవలందించిన సామాజిక సేవకులకు జాతీయస్థాయి అవార్డులు ప్రధానం చేశారు దీనిలో భాగంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలను గుర్తించి ప్రముఖుల చేతుల మీదుగా సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆకుల రమేష్ నంది అవార్డు ను సురభి శ్రీధర్ కు అందించారు. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది నిస్సహాయులకు దాతల సహకారంతో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. తను తీసుకుంటున్న ప్రతి అవార్డు తను చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయం అందిస్తున్న ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నానని తెలిపారు.సురభి శ్రీధర్ కు నంది అవార్డు రావడం పట్ల పలురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుకుంటున్నానని సురభి శ్రీధర్ తెలిపారు.

# కళ్ళు జీవితానికి వెలుగునిస్తాయి

**-క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 6 :** కళ్ళు జీవితానికి వెలుగు నిస్తాయి అని సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ అన్నారు.గురువారం రత్నాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని క్లబ్ మీడియా ఇంచార్జి మరియు మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, క్లబ్ కోశాధికారి కొప్పుల శ్రీపాద రావు, డైరెక్టర్ మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి సహకారంతో నిర్వహించారు.ఈ శిబిరంలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ మరియు టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో ఆపరేషన్ అవసరమైనవారిని గుర్తించి వారికి ఉచిత బస్ సౌకర్యం కల్పించి కరీంనగర్ లోని రేకుర్తి ఆసుపత్రికి తరలించడం జరిగింది.లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు దాదాపు 500 మందికి ఉచిత కంటి ఆపరేషన్ లను అన్ని వైద్య సౌకర్యాలు ఉచితంగా కల్పించి చేయించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో రామగిరి మండలంలోని అన్ని గ్రామాలలో ఇలాంటి కంటి వైద్య శిబిరాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.కంటి ఆపరేషన్ల ద్వారా దృష్టి సమస్యలు తగ్గిపోవడమే కాకుండా, కంటి చూపు కోల్పోయే ప్రమాదం కూడా తగ్గుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జీవన ప్రమాణాన్ని మెరుగుపరుస్తుంది.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి, ఉపాధ్యక్షులు కళాదర్ రెడ్డి, ఎల్‌సీఎఫ్ కోఆర్డినేటర్ మోలుమురు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి, క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ల వృత్తి ఎంతో పవిత్రమైనది

**-దైవజనులు హనుమంతరావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని), నవంబర్ 6 :** దేవుని సేవ చేసే పాస్టర్ల వృత్తి ఎంతో పవిత్రమైనదని హైదరాబాద్ నుండి వచ్చిన దైవజనులు హనుమంతరావు అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి వచ్చిన దైవజనులు హనుమంతరావుమంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో మూడు రోజులు జరిగిన బైబిల్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన



మాట్లాడుతూ దేవుని సేవ చేసే పాస్టర్ల వృత్తి ఎంతో పవిత్రమైనదని ఆయన కొనియాడారు. సమాజంలో శాంతిని నెలకొల్పుతూ ఆధ్యాత్మిక చింతన వైపు అనేకులను నడిపిస్తూ నిరంతరం ప్రార్థనలు చేస్తూ బైబిల్ చదువుతూ ఎంతో ప్రశాంతమైన జీవితాన్ని పాస్టర్లు కలిగి ఉంటారని ఆయన పేర్కొన్నారు. సంఘంలో సమాజంలో శాంతి కోసం పాస్టర్లు నిత్యం ప్రార్థన చేయాలని అధికారుల కోసం ప్రజా ప్రతినిధుల కోసం ప్రార్థనలో జ్ఞాపకం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సీయోను సంఘ పాస్టర్లు దూడ మహేష్ అజ్మీరా దయా రాజు, సుందిళ్ల ఆహారోన్, పులిగంటి మధుకర్, సుందిళ్ల సురేష్, మంథని మార్క్ సంఘ పెద్దలు అంకరి కుమార్,మంథని ప్రసాద్ అందే రమేష్ ఎంకే జోసఫ్ రామగిరి కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా నవగ్రహా లక్ష్మి గణపతి ప్రతిష్ట మహోత్సవం

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 06 :** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూర్ లో స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మి గణపతిస్వామి ఆలయంలో సధ్వజ నవగ్రహా లక్ష్మి గణపతి ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరుగుతోంది.వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు శంతన్ శర్మ, పిప్పలపెల్లి వేణుగోపాల్ శర్మలతో కలిసి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శాంతి మంత్ర పఠనం,కంకణధారణ,కలశపూజ, గణపతి పూజ,దీక్ష వస్త్రధారణ, యాగశాల ప్రవేశం,అఖండ దీపస్థాపన, అంకురారోహణ,నాంది సమారాధన, యాగశాల సంస్కారం,నవగ్రహ, వాస్తు, యోగిని మాతృక, క్షేత్రపాలక మండప ఆరాధనలు,శోడశ కలశపూజ నిర్వహించారు.రేపు స్థాపితా దేవత పూజ హవనములు,మహా స్నపనం, సామూహిక కుంకుమార్చన, ధాన్యాధి వాసం,పుష్పదివాసం, ఫలాదివాసం, శయ్యాదివాసం,8న యంత్ర ప్రతిష్ట, కలశపూజ, గణపతి పూజ, గర్భగుడి ప్రవేశం, గ్రామ ప్రతిష్ట, వాస్తుబలి, యోగి బలి, మాతృక బలి, తదితర కార్యక్రమాలు ఉంటాయని కమిటి



అధ్యక్షులు కంది అశోక్ రెడ్డి తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతులు కలపిస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజారాంపల్లిలో సైబర్ జాగృక్త్ దివస్

**చురకలు విలేకరి, ఎండపల్లి, నవంబర్ 6 :** సైటర్ జాగ్రుక్త్ దివస్ సందర్భంగా వెల్గటూర్ ఎస్సై ఆర్. ఉమా సాగర్ ఆధ్వర్యంలో ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని అక్షర హై స్కూల్లో విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నకిలీ ట్రేడింగ్ ప్లాట్ఫార్ములు, సార్టైమ్ ఉద్యోగాల మోసాలు, తెలియని లింకులు- ఏపికె ఫైళ్ల ద్వారా జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్లైన్




బ్లాక్ మెయిల్ పద్ధతులపై విద్యార్థులకు వివరించారు.. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ఈజీ మనీ ఆశలకు లోను కాకూడదని అధికారులు సూచించారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పెట్టుబడి మోసాలు మొదట లాభాలు చూపించి తర్వాత పెద్ద ఎత్తున మోసాలు చేస్తున్నట్లు వివరించారు. టెక్నాలజీ అభివృద్ధితో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో కొత్త పద్ధతుల్లో మోసాలు జరుగుతున్నాయని, 'డిజిటల్ అరెస్ట్' అంటూ భయపెట్టే మోసాలకు గురి కాకూడదని తెలిపారు. అపరిచిత లింకులు, ఏపికె ఫైళ్లను ఓపెన్ చేయరాదని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలని లేదా ఆన్లైన్లో సైబర్ క్రైమ్ పోర్టల్లో 48 గంటలలో ఫిర్యాదు చేయాలని కోరారు.

# కోరుట్లలో సైబర్ జాగృత దివస్ కార్యక్రమం

**చురకలు ప్రతినిధి కోరుట్ల, నవంబర్, 06 :** సైబర్ జాగృత దివస్ కార్యక్రమం లో భాగంగా కోరుట్లలోని పి.ఆర్.బి.ఎం జూనియర్ కాలేజీ లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు, ఎస్ఐ ఎం. చిరంజీవి ప్రధాన అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు సుమారు 400 మంది విద్యార్థినీ విద్యార్థులకు రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలపై విస్తృత



అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఎవరూ సైబర్ మోసాలకు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరానికి బలవుతే వెంటనే 1930 నంబర్కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సీఐ సురేష్ బాబు విద్యార్థులకు సూచించారు. అలాగే యువతలో పెరుగుతున్న గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలు వారి బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని హెచ్చరించారు. మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు, అనర్థాల గురించి విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.



## శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు

**-ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్,నవంబర్ 6 :** శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు గురువారం హుజురాబాద్లో ఘనంగా నిర్వహించారు.శ్రీ చైతన్య ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ కాకతీయ పాఠశాలలో అధ్యాపకులు, విద్యార్థులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగాపాఠశాలప్రిన్సిపాల్ ఎంసందీప్ కుమార్ మాట్లాడుతూ...ఝాన్సీలక్ష్మీబాయిశ్రీ చైతన్య విద్యాసంస్థలను స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని గుర్తు చేశారు. అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని, విద్యతోపాటు ఝాన్సీ లక్ష్మీబాయి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారన్నారు. ఆమె మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మల్లెంపాటి శ్రీధర్, మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం మధుసూదన్ రెడ్డి, కోఆర్డినేటర్ రాంబాబు, డీన్ శ్రీనివాస్, రజిత, స్రవంతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరాములపల్లిలో సైబర్ నేరాల పై అవగాహన




**చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 6 :** మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో సైబర్ జాగ్రూక్త దివస్ సందర్భంగా గురువారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరిగే విధాల గురించి వివరిస్తూ, సైబర్ క్రైమ్ జరిగిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇటీవల కాలంలో క్రిప్టో కరెన్సీ, ఆన్లైన్ ట్రేడింగ్, డిజిటల్ అరెస్ట్, ఆన్లైన్ గేమింగ్, ఏపికె ఫైల్స్, ఫేక్ ఇన్సూరెన్స్, పార్ట్ టైం జాబ్స్, డీప్ ఫేక్ ఫొటోస్ అంటూ పలు విధాలుగా జరిగే సైబర్ నేరాల గురించి వివరిస్తూ, తగిన జాగ్రత్తలు సూచించారు. ఒకవేళ సైబర్ నేరం జరిగినట్లయితే 1990కు ఫోన్ చేసి గాని, సైబర్ క్రైమ్ పోర్టల్లో గాని, పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు.

## ప్రజలకు నాణ్యమైన నీటిని అందించాలి



**చురకలు విలేకరి,మెట్పల్లి, నవంబర్ 6 :** ప్రజలకు నాణ్యమైన నీటిని అందించాలని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని వాటర్ ప్లాంట్ యాజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ యాజమానులు 2 నెలల లోపు ఐఎస్ఐ మార్కు అనుమతులు తెచ్చుకోవాలని, మంచినీటి శుద్ధి చేసి ఇవ్వాలని, వీరు అందించే డబ్బాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వాటర్ ప్లాంట్ యాజమానులు నిబంధనలు పాటించకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్ పెక్టర్ అక్షయ్ కుమార్, ముజీబ్, వాటర్ ప్లాంట్ల యాజమానులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ అభివృద్ధికి కారకుడిని నేనే...

**-మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**

**-హుజురాబాద్ ప్రజలను కాపాడుకుంటా**



**కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్ :** హుజురాబాద్ నియోజకవర్గంతో తనకు 25 ఏళ్ల అనుబంధం ఉందని, ఇక్కడి అభివృద్ధికి కారకుడిని తానే అని, ఇక్కడి ప్రజలను ఆదుకుంటానని, అభివృద్ధికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఉద్వేగంగా అన్నారు.గురువారం కమలాపూర్ మండలంలోని పలు గ్రామాల నుండి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు కమలాపూర్ మండల కేంద్రంలో ఈటెల సమక్షంలో బిజెపిలో చేరారు.ఈ సందర్భంగా ఈటల మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తాను అగ్రగామిగా నిలిపానని గుర్తు చేశారు. 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ తాను అభివృద్ధికి కృషి చేశానని గుర్తు చేశారు.రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారం లోకి రావడం ఖాయం అన్నారు. ఇక్కడి నుండి స్థానికల్లో అత్యధిక స్థానాలలో బిజెపిని గెలిపించాలని కోరారు. తాను ప్రజలకు పార్టీ శ్రేణులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఇక్కడ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేయించానని,సబ్ స్టేషన్లు తీసుకు వచ్చానని,అన్ని గ్రామాలకు అన్ని రహదారులను నిర్మించానని, వంతెనల ను పూర్తి చేశానని, గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టించానని స్పష్టం చేశారు. హుజురాబాద్ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నానని,వారి రుణం తీర్చు కోలేనిదని అన్నారు.హుజురాబాద్ ప్రజలతో తనకున్న అనుబంధాన్ని ఎవరు విడదీయలేరని ఆయన ఆవేశంగా అన్నారు.తనను కన్న కొడుకుల ఆదరించారని,వారి ఆదరాభి మానాలను ఎప్పుడూ మర్చిపోలేనని, భవిష్యత్తులోనూ వారి రుణం తీర్చు కుంటానని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఎలా పోరాటం చేశాను అలాగే హైదరాబాదులోను హైడ్రా బాధితుల తరఫున తాను పోరాటం చేస్తున్నానని వివరించారు.ఈ సమస్య లపై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నది తామేనని అన్నారు. తనకు తెలియని అధికారులు ఎవరూ లేరని స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి స్థానాలు గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్తానని అన్నారు. ఇప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గం నుండి వేలాదిగా ప్రజలు తన వద్దకు వస్తున్నారని మరి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు.తన వద్దకు వచ్చే వారిని ఏ కులమని ఏ ప్రాంత మని తాను అడగనని వారి పని చేసి పెట్టడం,వారి బాధలు వినడం పరిష్క రించడం తన బాధ్యత అని అన్నారు. నియోజకవర్గంలో మిగిలిపోయిన పనులు కావాలంటే బిజెపిని గెలిపించాలన్నారు. స్థానిక సంస్థలపై ప్రజాప్రతినిధుల పెత్తనమే ఉంటుందని అన్నారు. స్థానిక సంస్థల కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులను ఎవరు నిలిపివేయలేరని అన్నారు. హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఏనాడు గెలవలేదని ఈటల స్పష్టం చేశారు. 1983లో మాదాడి రామచంద్రారెడ్డి గెలిచారని,మొన్నటిసారి కొంత కాంగ్రెస్ గాలి వీచింది కాబట్టి కొన్ని ఓట్లు వచ్చాయని అన్నారు. దళిత బంధు లబ్ధిదారులకు డబ్బులు వచ్చేందుకు పోరాడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండి కళాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మదర్స దర్గాల వివరాలు నమోదు చేయించండి



**చురకలు విలేఖరి,కరీంనగర్, నవంబర్, 06 :** వాక్ఫ్ బోర్డు కు సంబంధించిన బిల్లు గత పార్లమెంటు సమావేశంలో ఆమోదం పరిచినారు కనుక ముస్లిం కమిటీకి సంబంధించిన కొన్ని సంస్థలు న్యూఢిల్లీ సుప్రీంకోర్టులో కేసు వేసి గతంలో పార్లమెంట్లో పార్లమెంట్ సభ్యులు ఆమోదం పరిచిన కొన్ని షరతులను వాక్ఫ్ బోర్డు నుండి మినహించినారు. అలాంటప్పుడు భారతదేశంలో ఉన్న అందరూ ముస్లిం సంస్థలు మజీద్ కమిటీ కానీ దీన్ని మదర్సా ముస్లిం ఖబరస్థాన్ మరియు ఇతర ముస్లిం ఆస్తులను మన ఆస్తులని చెప్పుకోవడానికి మన వద్ద మజీద్ కమిటీ భూమి కొనుగోలు చేసి మజీద్ కట్టిన దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ లేక ఎవరైనా ముస్లిం సోదరులు మస్జిద్ కొరకు విరాళంగా ఇచ్చిన భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ 19 91 గేజిట్ లో నమోద కాకుండా ఈ మధ్యకాలంలో కొనుగోలు చేసి విరాళం తీసుకొని మస్జిదులుగాని ముస్లిం ఖబరస్థాన్ దీన్ని మదర్స లాంటి నిర్మాణం చేసిన అన్నిటి డాక్యుమెట్లను ఆ యొక్క మజీద్ కమిటీ అధ్యక్షులు తమ వద్ద ఉన్నట్లయితే కరీంనగర్లో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ సంస్థ ఆధ్వర్యంలో రెండు బ్రాంచ్ లు ఈ యొక్క మజీద్ కమిటీ ప్రాపర్టీ గురించి కబ్రిస్తాన్ దీని మదర్స లాంటి మరియు ముస్లిం ఇతర సంస్థలు ఉన్నటువంటి డాక్యుమెట్లను కరీంనగర్ కు వెళ్లి అక్కడ ఇచ్చినట్టయితే మీ మజీద్ కు సంబంధించిన ఈద్గా కబ్రిస్తాన్ దీని మదర్స లాంటి సంస్థలు వారు అక్కడ వాక్ఫ్ బోర్డు నమోద లో చేస్తున్నారు, కనుక ఈ అవకాశాన్ని మీరందరూ ఉపయోగించుకోవాలి డిసెంబర్ నెలలో ఈ అవకాశం ముగుస్తుంది కనుక ఇలాంటి అవకాశం మళ్ళీ రాదు కనుక అన్ని మసీదులకు సంబంధించిన కమిటీ నాయకులు దర్గాలకు సంస్థలకు సంబంధించిన డాక్యుమెంట్లు అన్నిటిని ముతఫ్ వలి ఎవరు ఎవరి పరిధిలో సంస్థలు నడుస్తున్నాయో దానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను తీసుకొని వెళ్లి అక్కడ ఇవ్వాలని వారందరూ దీనిని వాక్ఫ్ బోర్డు లో నమోద చేస్తారు అని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మజీద్ కమిటీ అధ్యక్షులకు దీన్ని మదర్స యజమానులకు ఖబరస్థాన్ కమిటీ నాయకులకు దర్గాలకు సంబంధించిన ముత్తవ్వలి లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతి రైతుకు న్యాయం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) నవంబర్ 6 :** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెం కన్న పేర్కొన్నారు.గురువారం తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు రైతుల కోసం మంథని వ్యవ సాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, సింగిల్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ లతో కలసి ధాన్యం ఆరబెట్టే పరికరం ప్రారంభం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.... వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతో ధాన్యం డ్రై చేసే పరికరం ప్రారంభించడం జరిగిందని వారు వివరించారు. దీని విలువ ఒకదానికి 14 లక్షల రూపాయలు ఉంది, రెండు పరికరాలు ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో రెండు పరికరాలకు రావడం సంతోషకరమని అన్నారు. డ్రైయర్ పనికిరం 1 గంటకు 25 క్వింటాళ్ల ధ్యానాన్ని డ్రై చేస్తుందని



అన్నారు. రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుందని, రైతు కూలీ సుఖంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుం దని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం మంత్రి శ్రీధర్ బాబు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతి నిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన



**-వాకింగ్ చేసే ప్రజలను కలసి సూచనలు చేసిన పోలీస్ అధికారులు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 6 :** ప్రజల్లో సైబర్ భద్రతపై చైతన్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ శాఖ ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే దిశగా విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నారు. గురువారం వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ఉదయం వాకింగ్ చేసే ప్రజలను కలిసి సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉదయం వాకింగ్ కు వచ్చే ప్రజలను పోలీసులు ప్రత్యక్షంగా కలిసి సైబర్ మోసాల నుండి రక్షించుకునే విధానాలపై వివరించారు. ప్రజలు ఆన్లైన్లో ఆర్థిక లావాదేవీలు చేయడం, షాపింగ్, ట్రేడింగ్, సోషల్ మీడియా ఉపయోగించడం వంటి సందర్భాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ మోసగాళ్లు పలు రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, ఫోన్ కాల్స్, ఫేక్ వెబ్సైట్లు, సోషల్ మీడియా లింక్స్, ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్స్ ద్వారా వ్యక్తిగత వివరాలు దొంగిలించి ఖాతాల్లో నుంచి డబ్బు తీసుకుంటున్నారని తెలిపారు. సైబర్ మోసల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింక్స్ పై క్లిక్ చేయరాదని, బ్యాంకు వివరాలు, ఓటిపి, ఆధార్, పాన్ నంబర్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వవద్దని, ఏదైనా అనుమానం కలిగితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930కు కాల్ చేయాలని, ఆన్లైన్లో సైబర్ క్రైమ్ వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.




# సింగరేణి కార్మిక కుటుంబాలకు శుభవార్త



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 6 :** మెడికల్ పూర్తిచేసిన సింగరేణి లో నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని ఐ ఎన్ టి యు సి నాయకులు పేర్కొన్నారు.ఐ ఎన్‌టియు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా సింగరేణిలో మెడికల్ పూర్తి చేసి ఇప్పటివరకు నియామక పత్రాలు పొందని దాదాపు 473 మంది కారుణ్య అభ్యర్థులు ఈ నెల 12వ తేదీన కొత్తగూడెం వేదికగా నియామక పత్రాలు అందుకోనున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా జరగనుంది.సింగరేణి కంపెనీలో వివిధ పరిపాలనా కారణాలతో ఎన్నో నెలలు గా పెండింగ్‌లో ఉన్న ఈ నియామక పత్రాల జారీ కోసం, ఐ ఎన్ టి యు సిసెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ నిరంతరం యాజమాన్యం మరియు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఫలితంగా ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకో బడింది.దీని ద్వారా సింగరేణి వ్యాప్తంగా 473 మంది కార్మిక కుటుంబాలు న్యాయం పొందనున్నాయి.ఐ ఎన్ టి యు సి నేతృత్వంలోని ఈ విజయం కార్మికుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబాటును మరోసారి నిరూపిస్తోంది.